31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- మెట్‌పల్లి పట్టణంలో వరుస దొంగతనాల కేసులు ఛేదించిన పోలీసులు
- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల పట్టివేత
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 5 : మెట్‌పల్లి,పరిసర ప్రాంతాల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు నిందితులను మెట్ పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. నిందితుల నుంచి 15 తులాల బంగారం,32 తులాల వెండి,ఒక ఇనుప రాడ్ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. 2లో






## జగిత్యాల రాజకీయాల్లో

# అనూహ్య మలుపు



- కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రచారం.
- స్వతంత్రులకు మద్దతుగా ప్రచారం చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.
- గందరగోళానికి గురవుతున్న ఓటర్లు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 5 : జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో రాజకీయాలు అనూహ్య మలుపులు తిరుగు తున్నాయి. బుధవారం తాను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనేనని చెప్పిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి సైతం తన వర్గీయులకు కాంగ్రెస్ పార్టీ బి-ఫాంలు కేటాయించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ గురువారం ఆయన సైతం పట్టణంలోని పలు వార్డుల్లో స్వతంత్రులుగా బరిలో ఉన్న తన వర్గీయులకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి జగిత్యాల కాంగ్రెస్ లో దొంగలు పడి, తమ గుర్తును ఎత్తుకెళ్లారని, అందుకే స్వతంత్రులుగా బరిలో ఉన్న అసలైనా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించిన గుర్తులకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**జగిత్యాలలో మలుపులు తిరుగుతున్న రాజకీయాలు....**

బిఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని చెప్పిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన -2లో

### మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే..

## కేంద్రం నుంచి వరదలా నిధులు

- కాంగ్రెస్ బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- హుజురాబాద్‌లో బిజెపి రోడ్ షో



చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 5 : మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడి నిధులను కేంద్రం నుండి వరదలా తెచ్చి అభివృద్ధి చేస్తానని, హుజురాబాద్ను అద్దంలా తీర్చిదిద్దుతానని, కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు మున్సిపాలిటీల అభివృద్ధికి చేసింది ఏమీ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ కూడలి వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార సభ, రోడ్ షోలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు డబ్బులు బాగా సంపాదించుకున్నారని వారి వద్ద డబ్బులు తీసుకొని కమలం గుర్తుకు ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపిని గెలిపిస్తే పన్నులు పెంచకుండా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనలో హుజురాబాద్ మున్సిపాలిటీ గ్రామపంచాయతీ కంటే అధ్వానంగా ఉందని ఎద్దేవా 2లో

## కాంగ్రెస్ బిజెపిలకు ఎందుకు ఓటెయ్యాలి?

- కెసిఆర్ చేసిన పనులే తప్ప.. కాంగ్రెస్ బిజెపి చేసింది ఏమీ లేదు
- ఆరు గ్యారెంటీలు అడుగుతున్నందునే నాపై కుట్రలు.. కేసులు..
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- బోర్నపల్లిలోని 12,14,24,వార్డులో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్



చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 5 : గ్రామాల్లో పట్టణాల్లో నాడు ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే తప్ప కాంగ్రెస్ బిజెపి చేసింది ఏమీ లేదని తట్టెడు మట్టి కూడా తీయలేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి లో 12,14,24,వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయనకు పట్టణ ప్రజలు ఘనస్వాగతం పలికి బ్రహ్మ రథం పట్టారు.బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతినిత్యం తాను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చి మోసం చేసిన హామీలను ప్రశ్నిస్తున్నారని అందుకే తనపై కేసులు పెట్టారని మండిపడ్డారు. వీణవంకలో జాతరకు వెళితే తనను అడ్డుకున్నారని..పోలీసులు గొరగొర గుంజుకు వెళ్లారని.. తనను గుంజుకు వెళితే పరవాలేదని కానీ..తన భార్య బిడ్డను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు. తన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తనను అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ఓట్ల కోసం వస్తే వాళ్లని నిలదీయాలని 2లో

## మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఫిబ్రవరి 5 :** మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారూ .మంథని పట్టణంలోని 2వ,3వ,5వ,6వ, వార్డులలో సంబంధించిన అంబేద్కర్ నగర్,ముత్యాలమ్మ వాడ, బోయినపేట,దుబ్బగూడెం, గొల్లగూడెం ప్రజలతో మాట్లాడుతూ పార్టీ బలపరచినటువంటి అభ్యర్థులను 11 తేదీన చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుని మంథని పట్టణ ప్రజలను కోరుతూ అభివృద్ధికి భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.

## కాంగ్రెస్ బిజెపిలకు ఎందుకు ఓటెయ్యాలి?

**మొదటి పేజీ తరువాయి...**

కోరారు.గ్రామాల్లో పట్టణాల్లో ఇళ్ళ ముందు రోడ్లు, డ్రైనేజీలు,వీధి దీపాలు,ఇతర మౌలిక సదుపాయాలన్నీ కేసీఆర్ హయాం లోని జరిగాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్ని నిలిపివేసిందని కౌశిక్ విమర్శించారు. కెసిఆర్ రైతుబంధు సమయానికి ఇచ్చారని, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, పింఛన్లు, కల్యాణ లక్ష్మి, కంటి వెలుగు, ప్రాజెక్టులు, తాగునీరు సాగునీరు అన్ని అందించారని గుర్తు చేశారు. నేడు ఒక పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అన్ని ఇస్తామంటూ హర్రాజు పాటలా నాడు చెప్పారని.. కానీ ఏ ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు.పింఛన్లు పెంచలేదని,మహిళలకు రూ. 2500ఇస్తామని ఇవ్వలేదని,కంటివెలుగు లేదని తులం బంగారం లేదని,రైతుల ధాన్యానికి బోనస్ లేదని,విద్యార్థులకు స్కూటీలు ఇవ్వలేదని,ఫీజు రియంబర్స్మెంట్లు చెల్లించలేదని అన్నారు.రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితి కూడా లేదని,యూరియా కోసం జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి కాంగ్రెస్ హయాంలో దాపురించిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు డబ్బులు పట్టుకొని వస్తున్నారని వారి వద్ద డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.ఇక్కడ తాను ఎమ్మెల్యేగా ఉన్నారని కానీ.. కౌన్సిలర్గా వేరే పార్టీ వారు గెలిస్తే వారు చేసేది ఏమీ ఉండదని..కారు గుర్తు అభ్యర్థులను గెలిపించి తనకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే బలాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు.బోర్నపల్లి నుండి ఇప్పల్ నర్సింగాపూర్ తను రోడ్డు ప్రతిపాదన పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ వెన్ను పోటువేస్తే గోసపడతామని కెసిఆర్ అనడే చెప్పారని అనుకున్నదే జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డులను తాము ఇంటింటికి ఇస్తున్నామని.. కాంగ్రెస్ అభ్యర్థులు ఓట్లకు వస్తే బాకీల గురించి నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జగిత్యాల రాజకీయాల్లో అనూహ్య మలుపు...

**మొదటి పేజీ తరువాయి...**అభ్యర్థులకు ప్రచారం చేయడం, కాంగ్రెస్ పార్టీ బి-ఫాంలు రాకపోవడంతో స్వతంత్రులుగా బరిలో నిలిచిన వారికి మద్దతుగా మాజీ మంత్రి జీవన్రెడ్డి ప్రచారం నిర్వహించడంతో జగిత్యాల రాజకీయాలు మలుపులు తిరుగుతున్నాయి. ఓటర్లు తాము ఎవరికి ఓటు వేయాలోనని గందరగోళానికి గురవుతున్నారు. అయితే స్వతంత్రులుగా బరిలో నిలిచిన వారు అసలైన కాంగ్రెస్ కార్యకర్తలని, వారు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోశారని, కష్టసమయంలో కాంగ్రెస్ పార్టీని వీడకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేశారని, జగిత్యాలలో వలసవాదులు కాంగ్రెస్ బి-ఫాంలు పొందారన్నారు. అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలు ఓటేసి గెలిపిస్తే వారికి ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానన్నారు. అయితే గురువారం కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తాను జగిత్యాల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, జగిత్యాల పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాన్ని బలపర్చే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇద్దరు నాయకులు తమ తమ వర్గీయుల గెలుపు కోసం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తుండ డంతో ఎవరికి ఓటు వేయాలో అర్థంకాక గందరగోళానికి గురవుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- **బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు**
- **పల్లకి మోసిన బోయలను పట్టించుకోలేదు**
- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 5 :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లలో ఏనాడు పేద ప్రజల సంక్షేమ పట్టించుకోలేదని, అర్హులైన పేదలకు ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డు, 12 వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ధర్మపురి ఆలయంలో పని చేస్తున్న పూజాలను పట్టించుకోలేదని, దేవుని పల్లకి మోసిన బోయలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆలయంలో పూజారుల సమస్యతో పాటు బోయలు, స్వీపర్ల సమస్యను పరిష్కారించానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాటు అధికారంలో ఉండి పేదల సంక్షేమం ఒక్క రోజు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచిన నేతల విలాస వంతంమైన జీవితాలు గడిపారు తప్ప పేద ప్రజలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో శ్రీలక్ష్మి నర్సింహాస్వామి ఆలయం దేవాలయంలో నిర్వహిస్తే కొంత మందికి మాత్రమే కల్యాణం వీక్షించే అవకాశం ఉండేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత గోదావరి నది ఒడ్డున శ్రీలక్ష్మి నర్సింహాస్వామి కల్యాణం నిర్వహించి లక్షల మంది ప్రజలు వి క్షించే విధంగా చేశామని మంత్రి గుర్తు చేశారు.ధర్మపురి పట్టణం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే వచ్చే మున్సిపాలిటి ఎన్నికల్లో 15 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మవద్దని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓటర్లకు పిలుపునిచ్చారు. రెండు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిస్తే 60 రోజుల్లో అధికారులను వెంట బెట్టుకొని వచ్చి డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. రెండు వార్డుల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**మొదటి పేజీ తరువాయి...**

గురువారం మెట్పల్లి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలో గత జనవరినెలలో వరుసగా ఆరు దొంగతనాల ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.ఈ వరుస దొంగతనాల కేసులను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, మెట్పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో మెట్పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్,నవీన్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి నట్లు ఎస్పీ తెలిపారు.

**ప్రత్యేక బృందాల ఏర్పాటు - నిందితుల పట్టివేత...**

ప్రత్యేక బృందాలు మెట్పల్లి, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించి, సీసీటీవీ ఫుటేజ్, డాగ్ స్క్వాడ్ ఆధారంగా విచారణ కొనసాగించి నిందితులకు సంబంధించి కీలక సమాచారం సేకరించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా మంగళవారం నాడు మెట్పల్లి కొత్త బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పండుగ రమేశ్, పల్లెపు రమేశ్రను సీఐ, సిబ్బంది అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి దొంగిలించిన 3.5 తులాల బంగారు పుస్తెల తాడు మరియు ఒక ఇనుప రాడ్ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో మిగతా నిందితులైన గుంజే గంగాధర్, ఒర్సు గంగమణిలను కూడా అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. గంగాధర్ వద్ద నుంచి 2 తులాల బంగారు పుస్తెల తాడు, 1 తులం బంగారు చైన్, గంగమణి వద్ద నుంచి 2 తులాల బంగారు నెక్లెస్, 18 తులాల వెండి పట్టా గొలుసులు, నేరాల్లో పాల్గొన్న గైని కిరణ్ వద్ద నుంచి 11 తులాల వెండి పట్టా గొలుసులు, పెద్దూరు మల్లేశ్వరి వద్ద నుంచి 3 తులాల వెండి బ్రె స్లెట్లు, దొంగలించిన సొత్తు కొనుగోలు చేసిన ఇందూరి రాకేష్ వద్ద నుంచి 3 తులాల బంగారు నెక్లెస్,1తులం బంగారు చైన్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి సుమారు 15తులాల బంగారు ఆభరణాలు,32తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. సీసీటీవీ,

**డాగ్ స్క్వాడ్ ఆధారాలతో కేసు ఛేదన...**

దొంగతనం కేసును ఛేదించడంలో సీసీటీవీ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ ద్వారా కీలక ఆధారాలు లభించాయని, వాటి ఆధారంగానే కేసును విజయవంతంగా ఛేదించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా దొంగతనం కేసును ఛేదించిన మెట్పల్లి పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డులు అందజేశారు.జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నివాస గృహాలు మరియు వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని ఎస్పీ ప్రజలను కోరారు.ఈ సమావేశంలో డీఎస్పీ రాములు,మెట్పల్లి సీఐ అనిల్‌కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ ,అనిల్,నవీన్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే..కేంద్రం నుండి వరదలా నిధులు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా.. రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చెప్తున్నారని, ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని బండి సంజయ్ విమర్శించారు.బిఆర్ఎస్ కేంద్రంలో గాని ఇటు రాష్ట్రంలోగాని ఎక్కడ అధికారంలో లేదని“న ఘర్కాన ఘూట్కా“ వారిని గెలిపిస్తే ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు.తాము అభివృద్ధి చేయాలనే కసితో ఉన్నామని.. పూర్వ కరీంనగర్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో.. బిజెపి అధికారంలోకి రాబోతోం దని ఆయన జోస్యం అని చెప్పారు. కేంద్ర నిధులతో తాము హుజురాబాద్ కు మినీ స్టేడియం మంజూరు చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే ఇక్కడి వాకర్ల కోసం క్రీడాకారుల కోసం మిని స్టేడియం నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గడచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వలేదని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తులం బంగారం మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేల పింఛన్, విద్యార్థులకు స్కూటీలు, ఉద్యోగాలు, ఇళ్లు ఏమి ఇవ్వలేదని.. కాంగ్రెస్కు ఓటు ఇస్తే భస్మాసుర హస్తమేనని ఎద్దేవా చేశారు. తాము కరీంనగర్ను స్మార్ట్ సిటీగా చేసామని, నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని, పదో తరగతి పిల్లలకు 20వేల సైకిళ్లు ఇచ్చామని, పరీక్ష ఫీజులు కట్టామని, హుజురాబాద్ మునిసిపాలిటీకి రూ.20 కోట్లు ఆర్థిక సంఘం నిధులు తెచ్చామని, రూ.16 కోట్లు అమృత నిధులు తెచ్చామని, మౌలిక సదుపాయాల కోసం రూ.36 కోట్లు తెచ్చామని,స్వచ్ఛభారత్ కోసం కోటి రూపాయల తెచ్చామని,ఎంపీ లాడ్స్ కింద ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని,హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలు రూ.రెండు కోట్లతో తెచ్చామని బండి సంజయ్ వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించిన వెంటనే కేంద్రం నుండి 259 కోట్లు తెచ్చామని,మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే మరో రూ. 500 కోట్లు తెస్తామని, ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో గెలిపిస్తే మరో రూ.500 కోట్లు తీస్తామని హామీ ఇచ్చారు.బిజెపి అభ్యర్థులు ధనవంతులు కాదని గుణవంతులని ఆయన కితాబు ఇచ్చారు. కరీంనగర్ ఎంపిగా తన గెలుపు కోసం ఇక్కడి అభ్యర్థులు కృషి చేశారని వారిని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత తనపై, ప్రజలపై ఉందని అన్నారు.సభలో 30 వార్డులలో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులతో జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.బిజెపి సభ సక్సెస్ తో ఆపార్టీలో కొత్త ఉత్సాహ నెలకొంది. ఈ సభలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు,అభ్యర్థులు యాంసాని శశిధర్, దామెర అనూష అనురాగ్,పంజాల మనోజ్,గంగిశెట్టి ప్రభాకర్ సీనియర్ నాయకులు గంగిశెట్టిరాజు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించేందుకే స్వరాభిషేకం

**-అయ్యప్ప గురుస్వామి బండారు లక్ష్మీనారాయణ**



**చురకలు ప్రతినిధి జగిత్యాల ఫిబ్రవరి 05 :** అధ్యాత్మికతను పెంపోందించేందుకు భక్తులు ఆల యాలు సందర్శించి సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని అయ్యప్ప గురుస్వామి బండారు లక్ష్మీనారాయణ అన్నారు. జగిత్యాల అయ్యప్ప సేవా సంఘం ట్రస్ట్ సౌజన్యంతో మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని ప్రతి ఏటా బుగ్గరాం కు చెందిన నక్క రాజు నిర్వహించే 24 గంటల స్వరాభిషేకం ఈసారీ అయ్యప్ప దేవాలయంలో నిర్వహించనుండగా దానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం లక్ష్మీనారాయణ,పూజారి లక్ష్మీపతిలు ఆవిష్కరంచారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ గురు స్వామి,నక్క రాజులు మాట్లాడుతూ 8వ సారీ చేయబోతున్నా 24 గంటల స్వరాభిషేకం కార్యక్రమం ద్వారా సనాతన ధర్మం అంతరించి పోకుండా కాపాడడమేనని పేర్కొన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భక్తి భావం అలవాడుతుందన్నారు. ఈనెల 15 ఉదయం ప్రారంభమై మరుసటి రోజు ఉదయం వరకు అన్నీ రకాల భక్తి పాటలతో 24గంటలు నిర్విరామంగా స్వరాభిషేకం కొన సాగుతుందని నక్క రాజు తెలిపారు. కార్యక్రమంలో భగవత్ బంధువులు, మాతలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ నక్క రాజు కోరారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,ఆధ్యాత్మికపరులు బోయినపెల్లి శ్రీధర్ రావు,చుక్క గంగా రెడ్డి,కొండ్ర రాంచంద్రారెడ్డి,మార కైలా సం,కంచి కిషన్,గడ్డం రమేష్, నక్క గశీగారం,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటలను సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి

**-జిల్లా ఉద్యాన అధికారి : గడ్డం శ్యాం ప్రసాద్**

**చురకలు ప్రతినిధి కోరుట్లఫిబ్రవరి 05 :** కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లోని మామిడి తోటలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ఈ సంవత్సరం వాతా వరణ పరిస్థితులు మామిడి తోటలకు అనుకూలంగా ఉండటంతో పాటు జగిత్యాల జిల్లా మామిడి రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తు సస్యరక్షణ చర్యలు చేపట్టడం సమయానికి పురుగు మందులు స్ప్రే చేయడం తగిన సమయాల్లో నీటి తడులు ఇవ్వడం వలన మామిడి తోటల్లో విపరీతంగా పూత రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం తెల్లపూత దశ నుండి నల్లపూత దశకు చేరుకుని మడిపోయిన పూత రాలిపోయి జొన్న గింజ పరిమాణంలో మామిడి పిందెలు కనిపిస్తు న్నాయని చెప్పారు అధికంగా పూత రావడం వలన కొంతపూత రాలిపోవడం సహజ ప్రక్రియేనని రైతులు ఈవిషయంలో ఆందోళన చెందవద్దని సూచించారు కొన్ని తోటల్లో పచ్చి పూత దశలో అధికంగా నీరు పారించడం వలన తేనేమంచు పురుగు కనిపిస్తోందని తెలిపారు అలాగే గాలి చొరబడకుండా విపరీతంగా పూత రావడం వల్ల దోమ ఉధృతి కూడా ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు వీటి నివారణకు Neem



Ultra (వేపనూనె) 10000 PPM లీటరు నీటికి 1 మిల్లీ లీటరు టోల్ఫెన్ పైరెడ్ 1మి.లీ ప్రొపైకొనజోల్ 1 మి.లీ ప్లానోఫిక్స్ 0.2 మి.లీ చొప్పున కలిపి స్ప్రే చేయడం ద్వారా పూత రాలకుండా రక్షణ పొంద వచ్చని జిల్లా ఉద్యాన అధికారి సూచించారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యానఅధికారి శ్యామ్ ప్రసాద్ కోరుట్ల ఉద్యాన విస్తరణ అధికారి (HEO) అన్వేష్ అభ్యుదయ రైతు మిట్టపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 5 :** రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల్లో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారని జిపిఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. రికార్డులు సక్రమంగా ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీ పరిధి లో సమస్యల వివరాలు జిపిఓల వద్ద అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ మజీద్, డిప్యూటి తహసీల్దార్ సుమన్, ఆర్ ఐ జీవన్, జిపిఓలు పాల్గొన్నారు.

# అవగాహన లేకపోవడంతోనే జీర్ణకోశ సమస్యలు




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 5 :** అవగాహన లేకపోవడవతోనే మానవులకు జీర్ణకోశ సమస్యలు అధికమవుతున్నాయని సోమాజీగూడ యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కిరణ్ పెద్ది పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం నిరు పేదలకు సోమాజీగూడ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కిరణ్ పెద్ది ఆధ్వర్యం లో నిర్వహించారు. జీర్ణ కోశ సమస్యలపై అవగాహన కల్పించి మాట్లాడారు. జీర్ణకోశ సమస్య ఉన్న రోగులకు సాధా రణ కడుపు నొప్పితో మొదలై కాలేయం వరకు వెళ్తుంద న్నారు. ఇలాంటి సమస్య ఉన్న రోగులకు యశోద ఆసుపత్రి ఆధ్వర్యం లో ఆధునాతన,సాంకేతిక, అనుభవజ్ఞులై న నిపుణుల ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల రోగులకు సమగ్ర జీర్ణకోశ సంరక్షణలో సరికొత్త ప్రమాణాలతో సేవలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మేనేజర్ హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

## పంట రక్షణ కోసం పెట్టిన విద్యుత్‌కు వ్యక్తి మృతి

**-రాజేశ్వరరావుపెట్‌లో ఘటన**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పోలీసు స్టేషన్ పరిదిలోని రాజేశ్వరరావు పెట్ గ్రామనికి చెందిన సబ్బని గణేష్ (36)అనే వ్యక్తి అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని మృతుడు గణేష్ మరియు అక్కవత్తుల వినోద్, కోట సురేష్ మరి కొంతమంది కలిసి అడవిపశీదుల కాపల కోసం అని తేదీ 4 రోజున రాత్రి 8:30 గంటల సమయంలో వారి వారి తోట వద్దకు వెళ్లి బల్బు పెట్టుకుందామని బైరా చిన్న ఎర్రన్న వ్యవసాయ భూమిలో గల 11 కెవి ట్రాన్సఫార్మర్ కి అది ప్రమాదమని కరెంట్ షాక్ వస్తే మనుషులు చనిపోతారని తెలిసి కూడా వినోద్ , సురేష్ లు వైర్ ని ట్రాన్సఫార్మర్ కి తగిలిస్తుండగా అదే సమయంలో మృతుడు సబ్బని గణేష్ ఒక కొన్నను బల్బు పెడదామని బల్బ్ హోల్డర్ ను పట్టుకోగా కరెంటు షాక్ తగలాగా మెట్ పల్లి హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందినట్లుగా మృతుడి భార్య సబ్బని లహరి ఫిర్యాదు మేరకు నిందితులు అక్క వత్తుల వినోద్ మరియు కోట సురేష్ అను వారిపై ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తహశీల్దార్ వరప్రసాద్‌కు సన్మాణం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో తహశీల్దార్ వరప్రసాద్‌ను గురువారం మండలం లోని వేములకుర్తి గ్రామ ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,వార్డు సభ్యులు దోనికెన రాజేష్‌లు తహశీల్దార్‌ను మర్యదపుర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అరె రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం సైకత శిల్ప ప్రతిష్టారాధన ప్రారంభం

**-వాస్తూ పండితులు శ్రీ నంబీ వేణుగోపాలాచార్యచే ప్రారంభం**

**-నెల రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వనున్న వెంకటేశ్వరా స్వామి**



**చురకలు ప్రతినిధి జగిత్యాల ఫిబ్రవరి 05 :** కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమాన్ని గురువారం ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు నెల రోజుల పాటు దర్శనం కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు.

**నేటి నుండి మార్చి 5 వరకు**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పిన సైకత ఇసుక శిల్ప వెంకటేశ్వర స్వామి ఆరాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవి ల ఆధ్వర్యంలో రూపాకల్పన చేయగా గురువారం నుండి భక్తులు దర్శనం చేసుకొనున్నారు. కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సైకత శిల్ప ప్రతిష్టఆరాధన ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొనగా ప్రముఖులు ఎల్. చంద్రశేఖర్, ఎన్నం కిషన్ రెడ్డి, చీటీ శ్రీనివాస్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్, బెజ్జంకి సంపూర్ణ చారి, పాంపట్టి రవీందర్, గాజుల మహేష్, సత్యం, రేపల్లె హరికృష్ణ, ప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సేవకుల్లా పనిచేస్తాం

### -2,12,14,16,22 వార్డుల్లో హోరేత్తిస్తున్న కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారం



**చురకలు ప్రతినిధి జగిత్యాల ఫిబ్రవరి 05 :** జగిత్యాల మున్సిపల్ లో పోటీచేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు వారి వారి వార్డుల్లో ఇంటిశీటికీ తిరుగు ప్రచారం ముమ్మరం చేశారు.గురువారం జగిత్యాల పట్టణంలోని 2,10,11,14, 16,27,33,38 వార్డుల్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అభ్యర్థుల విజయానికి ప్రచారం నిర్వహించారు. మమ్ములను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామని హామీ ఇస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. 2,12,14,22 వార్డులోని ధరూర్ క్యాంప్, విద్యానగర్,బట్టీవాడ, ఉప్పరిపేట తదితర కాలనీల్లో నెలకొని ఉన్న సమస్యలను,ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తామని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 2 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బద్ధం లతా జగన్మోహన్ రెడ్డి,12వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి బోయినిపెల్లి ప్రశాంత్ రావు,22 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిట్ల అంజన్నలు గురువారం ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం హోరేత్తిస్తున్నారు. మహిళలు,వృద్ధులు,నాయకులు, యువకులు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వాదిస్తూ మద్దతు తెలుపుతుండడం తో బద్ధం లత,ప్రశాంత్ రావు,చిట్ల అంజన్నలు,సరిత,బింగి సుమ,స్వప్న, శేఖర్,ప్రచారంలో దుసుకుపోతున్నారు. జగిత్యాల పట్టణంలోని 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్తిగా పోటీ చేస్తున్న తాజా మాజీ కౌన్సిలర్ వారణాసి మల్లమ్మ ఆపిల్ గుర్తుకు ఓటువేసి గెలియించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.గురువారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లిన తిరుమలయ్య,మల్లమ్మలు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.అలాగే 14 వార్డులో స్వతంత్ర అభ్యర్థిబొల్లారపు స్వప్న గిరిధర్,16 వవార్డు స్వతంత్ర అభ్యర్థి బొల్లి శేఖర్ లు వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్తిశీచారు.ఆశీర్వధించి గెలిపిస్తే వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొంటూ ప్రచారంలో ముందుకెళ్తున్నారు.

# అవినీతి అరికట్టేందుకు జనసేన అభ్యర్థులను గెలిపించాలి

**-జనసేనపార్టీ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు రాధరపు ప్రభాకర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (05) :** అవినీతి అరికట్టేందుకు జనసేన అభ్యర్థులను గెలిపించాలని జనసేనపార్టీ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు రాధరపు ప్రభాకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పటణంలో జనసేన 10 వవార్డు అభ్యర్థి చిలువేరి లక్ష్మీ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి అవినీతి ని అరికట్టెందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోనిదెల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ గుర్తు కాసు గ్లాసు కే తమ ఓట్లు వేసి భారిమేజరిటీతో గెలిపించుకోవలన్నారు. ప్రతి సమస్య కు తమతో నడుస్తామని హమి ఇచ్చి ఓట్లు అభ్యర్తించారు. ఈకార్యక్రమంలో చిలువేరి లక్ష్మీ, చిలివేరి సాయికృష్ణ,సంకు అనంద్,మణిదిప్ జన సెనికులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సి.యం కప్ పోటీలు ప్రారంభం


### -ప్రారంభించిన మండల అభివృద్ధి అధికారి : వి. రామకృష్ణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 05 :** కోరుట్ల పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానంలో నియోజకవర్గ స్థాయి సి.యంకప్ క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమ య్యాయి కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల నుండి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు షెడ్యూల్ ప్రకారం గురువారం కోరుట్ల జూనియర్ కాలేజీ మైదానంలో ఖో–ఖో కబడ్డీపోటీలు నిర్వహించారు ఫిబ్రవరి 06న వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు ఫిబ్రవరి 07న చెస్ బ్యాడ్మింటన్ యోగా పోటీలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులుతెలిపారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి వి. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ లలో ప్రతిభ కనబరిచి నియోజక వర్గానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించేలా ముందస్తు ప్రణాళికలతో కృషి చేయాల ని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్లమండల విద్యాధికారి గంగుల నరేశం మెట్పల్లి మండల విద్యాధికారి చంద్రశేఖర్ మల్లాపూర్ మండల విద్యాధికారి దామోదర్రెడ్డి ఇబ్రహీం పట్నం మండల విద్యాధికారి మధు పెటా సెక్రటరీ అశోక్ విజయ్ మహిపాల్ శ్రీకాంత్ అజయ్ లక్ష్మణ్ దివ్య శ్రీలతతో పాటు నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న శ్రీ శ్రీనివాసుని సైకత శిల్పం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో గురువారం వేముల ఉమారాణి నిర్మాణ సారధ్యంలో సైకత కళాకారుల చే తయారు కాబడిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, గణపతి, సరస్వతీ సైకత శిల్పాలను శ్రీమాన్ నంబి నర్సింహా చార్య చిన్ను కౌశిక పండితుల పూజాదికార్యక్రమంతో ప్రారంభించారు. నిర్మాణ ప్రదాత వేముల ఉమారాణి భగవంతుని సంకల్పంతో ఈ కార్యక్రమానికి పూనుకున్నానని జగిత్యాల వాసులు నెల రోజుల పాటు సందర్శన కలదని భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ముసిపట్ల దేవేందర్, రవి రాథోడ్, ఎల్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గొడిసెలపేటలో గ్రామసభ



**చురకలు విలేకరి,ఎండపల్లి, ఫిబ్రవరి 5 :** ఎండపల్లి మండలం గొడిసెలపేట గ్రామంలో గ్రామ కార్యదర్శి మొహమ్మద్ హాఫిజ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత అధ్యక్షతన తొలిసారి గా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసభలో పలు సమస్య లు,గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు,ప్రజల సమస్యలపై చర్చించారు. గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వాటిని పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసుకుంటా మని గ్రామ కార్యదర్శి, సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ,వార్డ్ సభ్యులు,వివిధ శాఖల అధికారు లు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ సంఘ భవనానికి భూమిపూజ



**చురకలు విలేకరి,గొల్లపల్లి, ఫిబ్రవరి 5 :** గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా గ్రామ సంఘ భవన నిర్మాణం కోసం సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ భూమి పూజ గురువారం చేశారు. ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షలు మంజూరు అయ్యాయని సర్పంచ్ భవాని అర్వింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి, వార్డు సభ్యులు బొమ్మెల మధు, బుర్ర తిరుపతి, శ్రీపతుల లత, కాళ్ళ జామున, ఎంబ్రికాయల గంగాధర్, కోమల్ల హనుమంతు, గ్రామ సంఘాల అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, వివోవోలు నీరజ, జీవన్, మల్లీశ్వరి, ఎఫ్ఎ మహేందర్ రెడ్డి, టిఏ రాజేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం హోదాకు తగ్గట్లుగా మాట్లాడాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 5 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాకు తగ్గట్టుగా మాట్లాడాలని జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు అన్నారు. గురువారం పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ సభలో వెలమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడారని మండిపడ్డారు. ఆయనకు మాజీ సీఎం కేసిఆర్ కు ఏమైనా ఉంటే వ్యక్తిగతంగా చూసుకోవాలని, ఒక జాతికి సంబంధించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. జాతిని కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరంగా చర్యలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాయక సంక్షేమ మండలి సభ్యులు వేణుగోపాల్ రావు,పురుషోత్తం రావు,దివాకర్ రావు,కమలాకర్ రావు, కృష్ణ రావు, రవీందర్ రావు, ప్రశాంత్ రావు, అజయ్ రావు, సురేందర్ రావు, అనిల్ రావు, రాం ప్రసాద్ రావు, విజయ రంగ రావు,గంగారావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-సమక్క సారలమ్మ జాతర,గోదావరి పుష్కరాల స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి (కమాన్‌పూర్ )మంథని, ఫిబ్రవరి 05 :** పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలోని గోలివాడ,రామగుండం,గోదావరిఖని సమ్మక్క సారలమ్మ టెంపుల్,రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్,మంథని గౌతమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ , గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30వేలభక్తులు వస్తారనే అంచనాతో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని,అక్కడ స్నానాల ఘాట, ఘాట్ నిర్మాణం పనులు ఉన్నాయని, స్థలం ఏర్పాటు మొదలగు పనులు రోజుకు లక్ష భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు.సుందిళ్ల గ్రామం లోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండులక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని,ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తః రీ ఖాన్, జై దీప్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు బొనాంజ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 5 :** ఉత్తమ విద్యార్థులకు శ్రీరామలైఫ్ ఇన్సూరెన్స్ వారు బొనాంజా కల్పిస్తోందని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లో పోస్టర్ను ఆవిష్కరించారు.ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన'మిషన్ 10వ తరగతి'అను పోస్టర్‌ను పెద్దపల్లి డివిజనల్ మేనేజర్ వెంకట్ రాజం, గోదావరిఖని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై కొట్టే ప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసీపి రమేష్ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి"కార్యక్రమం అభినందనీయమని తెలిపారు.చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు.రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ యజమాన్యం తెలిపింది.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం వెంకట్రాజ్యం,డి ఓ లు కొట్టే భూమయ్య అమ్ముల రమేష్ , జనార్ధన్,ఎస్ ఓ లు గుమ్మడి శ్రీనివాస్ జబ్బార్ ఖాన్, ,సిబ్బంది అప్పల సాగర్, కుత్యం సతీష్, సాధనాల మణికంఠ, మహేష్ , జక్కుల మధుకర్ బోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బూర్ల సరోజన గంగయ్యల భారీ ర్యాలీ

**-చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన సరోజన**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 05 :** సిరిసిల్ల మున్సిపాలిటీ లోని 31 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బూర్ల సరోజన లింగయ్య 31 వార్డులో గురువారం బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి సరోజన ఓటర్లను కార్యకర్తలను ఓద్దేశి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను స్పందించి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని అధికారంలో ఉన్నందున ఓటర్లు ఆలోచన చేసి సిరిసిల్ల మున్సిపాలిటీలోని 31 అవార్డు మరింత అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఆమే విజ్ఞప్తి చేశారు.తనను గెలిపిస్తే సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌తో రేషన్ కార్డులులేని వారికి రేషన్‌కార్డు ఇళ్ళులేని నిరుపేధలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని వీధిలైట్లకు మురికికాలువలకు అధిక ప్రాధాన్యత నిస్తానని అన్నారు.ఇంటింటికి వెళ్ళి చేతిగుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని సరోజన అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ ఏఎంసి చైర్మన్ సాబేర బేగం గౌస్‌బాయ్, డైరెక్టర్ ఖాజాబాయ్,నాయకులు గౌస్,అరుణ,బండారి బాల్ రెడ్డి, షకిల్ , వంగ శ్రీకాంత్,చందు మధు శివ, సత్యం,తదితరులు పాల్గొన్నారు.



# రామ్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఫిబ్రవరి 5 :** మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి పార్థివదేహానికి మంత్రి శ్రీధర్‌బాబు నివాళులు అర్పించారు.గురువారం మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ తీసుకువచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి పార్థివదేహాన్నీ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు తెలిపారు.అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాంరెడ్డి గ్రామ సర్పంచిగా....ఎంపీపీగా... శాసనసభ్యునిగా ఆయన మంథని నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారనీ. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# గుగ్గిళ్ళ శరత్‌గౌడ్‌కు పరామర్శ



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 05 :** తంగళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సమయం లో పక్కనే అటుగా వెళుతున్న కాంగ్రెస్ కార్యకర్త ను,బీఆర్ఎస్ నాయకులు దాడి చేయగా గాయపడిన గుగ్గిళ్ళ శరత్ గౌడ్ ను రెండు రోజుల క్రితం చికిత్సకోసం సిద్దిపేటకు తరలించగా గురువారం ఉదయం సిద్దిపేట లోని శుశ్రుత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కుడి కాలుకు లెగ్మెంట్ ఆపరేషన్ జరిగింది.ఈ సందర్బంగా గుగ్గిళ్ళ శరత్‌ను సిద్దిపేట ఆసుపత్రిలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ జే (టోనీ) పరమర్షించారు ఆయనతో పాటు నాయకులు పరామర్శించారు.

# సింగారం గ్రామంలో వివో బిల్డింగ్‌కు భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 05 :** జాతీయ ఉపాధిహామీ పథకం నుండి విడుదలైన 10.00000రూపాయలతో మహిళా సంఘాల అభివృద్ధి కొరకు వివో బిల్డింగ్‌కు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముత్యాల ప్రమీల - బాలరాజు.మాట్లాడుతూ రానున్న ఐదెండ్ల కాలం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ఉపసర్పంచ్ ధర్మగౌడ్,వార్డు,వార్డ్ సభ్యులు,మహిళా సంఘం అధ్యక్షురాలు, ఉపాధి హామీ కూలీలు,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు బిఆర్ఎస్ అభ్యర్థి కేసిరెడ్డి లావణ్య ప్రచారం

**-హుజురాబాద్ 26వ వార్డులో.. కేసిరెడ్డి లావణ్య ప్రచారానికి మంచి స్పందన**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 5 :** మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని 26వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కేసిరెడ్డి లావణ్య వార్డు మహిళలు ప్రజలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఆమె ప్రచారానికి మంచి స్పందన లభించింది .గతంలో చేసిన అభివృద్ధి పనులను ఆమె వివరించారు.గతంలో మూడు సార్లు గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.మరోసారి అవకాశం ఇస్తే..ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవ చేస్తామని మరింత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వార్డు ప్రజలు గత 15 ఏళ్లలో తమను ఎంతగానో ఆదరించారని వారి రుణం తీర్చుకోలేనిదని ఆమె అన్నారు. వారి ప్రేమ సహాయ సహకారాలు మరిచిపోలేనని తెలిపారు. హుజురాబాద్లో 26వ వార్డును అన్ని వార్డులలో కెల్లా ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ఇక్కడ సక్సెస్ చేసామన్నారు.ఇక్కడి వ్యాపారులు, వైద్యులు, ప్రజలు తమకు ఎంతగానో సహకరించారని గుర్తు చేశారు.ఈనెల 11వ తేదీన ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభం అవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# "సతుల" గెలుపుకు "పతుల" ఆరాటం

**-మున్సిపల్ ఎన్నికల్లో బరిలో మహిళలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో సతుల గెలుపుకు పతులు కుస్తీ పడుతున్నారు.సతుల గెలుపు పతులకు అగ్ని పరీక్షలా మారింది.సతులతో కలిసి ఇల్లిల్లూ తిరుగుతూ..పరుగులు పెడుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సతులకు సూచనలు ఇస్తూ.. ఉత్సాహ పరుస్తూ.. ఎన్నికల ప్రచారంలో ముందుకు కదులు తున్నారు.బిఆర్ఎస్ నుండి నాలుగో వార్డులో ప్రతాప తిరుమల్‌రెడ్డి సతీమణి తార,13వ వార్డులో కొండ్ర నరేష్ సతీమణి జీవిత,18వ వార్డులో ప్రతాప కృష్ణ సతీమణి ప్రతాప మంజుల,20వ వార్డులో కొయ్యడ కమలాకర్ సతీమణి శ్రీదేవి, 23లో మొలుగు పూర్ణచందర్ సతీమణి సృజన కుమారి,25వ వార్డులో వెన్నంపల్లి కిషన్ సతీమణి లావణ్య, 27 వ వార్డులో తాళ్లపల్లి శ్రీనివాస్ సతీమణి రజిత పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్ నుండి 13వ వార్డులో సందమల్ల బాబు సతీమణి పుణ్య,20వ వార్డులో చింత శ్రీనివాస్ సతీమణి నిర్మల,25వ వార్డులో మంద భిక్షపతి సతీమణి శ్రీలత,27వ వార్డులో కోయల్కార్ బాలాజీ సతీమణి భారతి పోటీలో ఉన్నారు.బీజేపీ నుండి 20వ వార్డులో దామెర అనురాగ్ సతీమణి అనూష, 25వ వార్డులో మంచికట్ల మురళి సతీమణి మంచికట్ల (కొండ) ప్రశాంతి బరిలో నిలిచారు. తమ సతుల గెలుపుకు పతులు ప్రచారం చేయడం అందరిని ఆకట్టుకుంటోంది. తమ సతులతో కలిసి ఇల్లిల్లూ తిరుగుతూ ఓట్లు వేయాలని, గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

# పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికారాన్ని అందించాలి

**-మగ్గిడి స్వరూప-శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం) ఫిబ్రవరి 05 :** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు వస్తున్నటువంటి ప్రతి పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం,సంపూర్ణ ఆహారం అయినటు వంటి ఆకుకూరలు,పప్పులు,గుడ్లు, పాలు వంటి సంపూర్ణ ఆహారం పాఠశాలలోని విద్యార్థులకు అందించాలని,విద్యార్థులు ఇంటి వద్ద కూడా సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, పిల్లలు ఇలాంటి సంపూర్ణ ఆహారం తీసుకోవడం వల్ల శారీరక,మానసిక, జ్ఞానం ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుంది.అలాగే విద్యార్థులు ప్రతిరోజు క్రమంతప్పకుండా పాఠశాల కు హాజరు కావాలని అయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని, విద్యార్థుల కు విద్య రంగం,క్రీడారంగం, క్రమశిక్షణ అనేది ఉపాధ్యాయులు సక్రమంగా నేర్పాలని,ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి పద్ధతులు నేర్పినట్లైతే రాబోయే కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలుపుతూ ప్రతిరోజు తప్పకుండా విద్యార్థులకు సంపూర్ణ ఆహారం ఇవ్వాలని వంటవారికి, పాఠశాల ఉపాధ్యాయులకు తెలపడం జరిగింది. అనంతరం పాఠశాల లో మధ్యాహ్నం పెట్టే అటువంటి భోజనాన్ని సర్పంచ్ మగ్గిడి స్వరూప పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగిందని సర్పంచ్ మగ్గిడి స్వరూప తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్ యాదవ్, వార్డు సభ్యులు,ప్రధానోపాధ్యాయులు బాల శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రి సర్వేకు సర్పంచ్‌లు సహకరించాలి

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (05) :**

భుముల రి సర్వే కు సర్పంచ్ లు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయం లో మండల సర్పంచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశాల మేరకు గ్రామలలో భుముల రి సర్వేకు సర్పంచ్ లు సహకారాన్ని అందించాలన్నారు. మండలం లో జి పి ఓ లకు ఎర్పాటు చేసె తాత్కాలిక అఫిస్ లకోసం సర్పంచ్‌ల సహకరించారన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి, ఉపధ్యక్షుడు తరి రామనుజం, సర్పంచ్ లు బస శ్రావణ్, తోట రమేష్,కనుక నాగేష్,పోనుకంటీ వెంకటి,బండి రాజేష్, నాయకులు సంఘం సాగర్, చల్ల పురుషోతం తదితరులు పాల్గొన్నారు.



## రామ్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి వివేక్



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (మంథని) ఫిబ్రవరి 5 :** మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డి పార్థివ దేహానికి ని చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి నివాళులు అర్పించారు.మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డి పార్థివ దేహానికి కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రాజకీయ రంగంలో చంద్రుపట్ల రామిరెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని మంత్రి వివేక్ వెంకటస్వామి కొనియాడారు. మంథని ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం ప్రజలకు, అభిమానులకు తీరని లోటుగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రుపట్ల రామిరెడ్డి కి చివరి వీడ్కోలు పలికారు.

## నూతన పాస్టర్లకు గ్రాడ్యుయేషన్

**-సేవాభారత్ ఆధ్వర్యంలో పాస్టర్లకు పట్ట**

**-ఎల్లారెడ్డిపేట మండలంలో పాస్టర్లకు మొట్టమొదటి గ్రాడ్యుయేషన్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇండిపెండెంట్ పెంత కోస్తూ చర్చ్ ఆవరణం లో సేవ భరత్ డైరెక్టర్ ప్రభుదాస్, ఓఫీర్ న్యూ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరి రాజేష్ ఆధ్వర్యంలో బైబిల్ ట్రైనింగ్ చేసిన సుమారు 11 మందికి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బైబిల్ తర్ఫీదు పొందిన వారికి మొట్టమొదటిసారిగా గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా భారత్ డైరెక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే క్రీస్తు రెండవ రాకడ కొరకు ప్రతి ఒక్కరిని సిద్ధపరచాలని సూచించారు. ఏసుక్రీస్తు చూపిన సత్యం మార్గంలో ప్రతి ఒక్కరిని నడిపించాలని బోధించారు. బైబిల్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 11మందికి సర్టిఫికెట్లతో పాటు మోషే కర్రను అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవ భారత్ డైరెక్టర్ ప్రభుదాస్, ఏరియా మేనేజర్ మోజెస్, ఓఫీర్ న్యూ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరి రాజేష్, పాస్టర్లు క్రీస్తు దాస్,రత్నాకర్,కులేరి కిషోర్ కుమార్,సుమారు 200మంది క్రైస్తవులు పాల్గొన్నారు,

# స్వార్థపూరిత రాజకీయాలతో...రాజకీయాలు కలుషితం అయ్యాయి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి**

**-జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో సత్తా చాటుతాం**

**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 5 :** స్వార్థపూరిత రాజకీయాల తో... జగిత్యాల రాజకీయాలు కలుషితం అయ్యాయని,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలని,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో సత్తా చాటుతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఇటీవలే తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని వ్యాఖ్యానించడం హాస్యస్పదమని, సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేను అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని,ఎమ్మెల్యే డా.సంజయ్కు నైతిక విలువలు ఉంటే వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ టిక్కెట్పై పోటీ చేయాలని సవాల్ విసిరారు. 2014 తెలంగాణ ఉద్యమ కారుడు కాకపోయిన డా. సంజయ్ కుమార్కు కేసిఆర్ టిక్కెట్ ఇచ్చారని, టిఆర్ఎస్ తరుపున బరిలో దిగిన డా.సంజయ్ ఓటమి పాలైన 2018, 2023లో మళ్లీ టిక్కెట్ కేటాయించారని, ఎమ్మెల్యేగా గెలుపొందిన డా.సంజయ్ అభివృద్ధి పేరుతో తన స్వార్థానికి సీఎం రేవంత్రెడ్డిని కలిశారన్నారు. అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని ఎమ్మెల్యే చెబుతున్న మాటలన్ని దొంగ మాటలు,కపట నాటకలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇచ్చిన ఆరుగ్యారెంటీలు,420 హామీలను మర్చిపోయారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.జీవన్రెడ్డి పట్ల కాంగ్రెస్ అదిష్టానం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని,సీనియర్ నేత జీవన్రెడ్డి కూడా సహనం కోల్పోవద్దన్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి,ధర్మపురి,రాయికల్ మున్సిపాలిటీల ఎన్నికల్లో సత్తా చాటుతామని,2028లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో నాయకులు దావ సురేష్,పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, అయిల్నేని సాగర్రావు,ఎల్.కార్తీకేయ, వోల్లెం మల్లేశం,వొల్లాల గంగాధర్, పడిగేల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి, వనమాల నిరంజన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కుల సంఘాలకు న్యాయం

**-రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 5 :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కులసంఘాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.గురువారం చెన్నూరు మున్సిపాలిటీలో కుల సంఘాల నేతలతో మంత్రి వివేక్ వెంకటస్వామి సమావేశం నిర్వహించారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా.వివేక్ వెంకటస్వామి కుల సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని గౌడ కుల సంఘాల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయి,రానున్న మున్సిపల్ ఎన్నికలపై చర్చించారు.ఈ సందర్భంగా 16వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కోరారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, పార్టీని బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే,చెన్నూరు మున్సిపాలిటీ లోని గౌడ కులసంఘ భవన నిర్మాణానికి రూ.25 లక్షల నిధులతో మంజూరైన భవనానికి సంబంధించిన అధికారిక పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘ నాయకులకు అందజేశారు. ఈ నిధులు కుల సంఘాల అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాలకు దోహదపడ తాయని మంత్రి తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

**-చెక్ పోస్ట్ల వద్ద విధులలో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**-వెంకటాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 05 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పట్టణ ఇన్స్పెక్టర్ తో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గురువారం రోజున తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించరు.చెస్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు .మున్సిపల్ కోడ్ అమలులోకి వచ్చిన ప్పటి నుండి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 06 కేసులు నమోదు చేయడం జరిగిందని,తనిఖీల్లో 26,70,000/- రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని,10 కేసులలో 85.695 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా 80 కేసులలో 127 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్.ఐ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.



## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి,బీర్పూర్, ఫిబ్రవరి 5 :** బీర్పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామ సర్పంచ్ కోనపల్లి శేఖర్ మాతృమూర్తి మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ ఎంపిపి మసర్తి రమేష్,మాజీ జడ్పిటిసి ముక్క శంకర్,జితేందర్ యాదవ్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 5 :** రామగిరి మండలం కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ కు చెందిన బాదం రవికిరణ్ అనే యువకుడు సోమవారం రోజున క్రిమిసంహారకమందు సేవించి అపస్మారస్థితికి వెళ్ళాడు దీంతో తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. చికిత్స జరుగుతున్న సమయంలోనే బుధవారం రోజున రవి కిరణ్ తుది శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి బంధుమిత్రులతో మాట్లాడి పోస్టుమార్టం చేయడానికి గాంధీ హాస్పిటల్ కు తరలించారు. పోస్టుమార్టం చేయడానికి రెండు రోజులు పడుతుందని చెప్పగానే సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఫోన్ ద్వారా వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు గాంధీ ఆస్పత్రి అధికారులతో మాట్లాడి వెంటనే పోస్టుమార్టం చేయించారు. అలాగే ఆస్పత్రి ఖర్చులు 30 వేల రూపాయలు సైతం మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో మాట్లాడి మాఫి చేయించారు. కాగా గురువారం మంత్రి శ్రీధర్ బాబు కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోస్టుమార్టం చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 5 :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది అని పెద్దపల్లి ఎమ్మెల్యే విద్యా రమణారావు అన్నారు.గురువారం పెద్దపల్లి మున్సిపాలిటీ 23,మరియు 04 వ వార్డుల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ 23,04వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తాండూరి శ్రీమాన్ నారాయణ మరియు కొమ్ము సుధాకర్ ను మెజారిటీ తో గెలిపించాలన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డుల ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ఇంచార్జులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞ యాగాలు మానవళి సుభిక్షతకు తోడ్పడతాయి

**-సంపూర్ణ యజుర్వేద స్వాహాకార యజ్ఞంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 5 :** యజ్ఞ యాగాలు సమస్త జీవులను సుభిక్షంగా ఉంచడానికి తోడ్పడతాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.గురువారం స్థానిక శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సంపూర్ణ యజుర్వేద సహకార యజ్ఞంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని తెలిపారు.ఆధ్యాత్మిక కేంద్రంగా విరసిల్లుతున్న మంత్రపురిలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. శ్రీ శీలేశ్వర సిద్దేశ్వరస్వామి దేవాలయాల పునరుద్ధరణకు త్రికరణ శుద్ధితో కృషి చేస్తున్న లోకే మనోహర్ లోకే శరత్‌లను ఆయన ఈ సందర్భం గా అభినందించారు.అనంతరం వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈనెల 2 నుండి 7 వరకు శ్రీ గాయత్రి జప సహిత కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద సహకార యజ్ఞము ఘనంగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు అచలాపురం దుద్దిల్ల మనోహర్ శర్మ, వోజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలోని శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో వేదపండితుల సహకారం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 5 :** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛాయుతంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహిం చాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతు న్నాయని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం మెట్ పల్లి పట్టణంలోని చెక్ పోస్టును జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమానాస్పద వాహనాలు, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాల కోసం నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, సంబంధిత పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కీలక ప్రాంతాల్లో చెకోపోస్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహన తనిఖీలు కొనసాగుతాయని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ తనిఖీల్లో మెట్పల్లి డీఎస్పీ రాములు, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్, చెక్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.



# పక్కా ప్రణాళికతో ఆత్మవిశ్వాసంతో అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి**

**-బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 5 :** కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 11,13,14,15,4,12వ వార్డులలో ఆయన గురువారం సాయంత్రం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. బీ ఆర్ ఎస్ కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను 11 వ వార్డు కాల్వ అంజలి,13వ వార్డు సిద్ద తిరుపతి, 14వ వార్డు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, 15వ వార్డు గదాసు మంజుల, 4వార్డు బిరుదు కృష్ణ, 12 వ వార్డు దున్నపోతు ల లలిత ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపోల్స్‌లో..వారసులొస్తున్నారు..



బండ సింధూజ | వద్దూరి శ్రీలేఖ | పంజాల మనోజ్ | కొలిపాక అజయ్

**-మున్సిపల్ ఎన్నికలు వేదికగా రాజకీయ అరంగేట్రం**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మున్సిపల్ ఎన్నికలు వేదికగా రాజకీయ నేతల వారసులు రంగ ప్రవేశం చేస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె బండ సింధూజ చైర్మన్ పీఠం లక్ష్యం గా ఆరోవార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తోంది. మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె శ్రీలేఖ 22 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తోంది. బీజేపీ నేత పంజాల కళాధర్ కుమారుడు పంజాల మనోజ్ బి జె పి అభ్యర్థిగా 21 వ వార్డులో పోటీ చేస్తుండగా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్ ల కుమారుడు కొలిపాక అజయ్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా 11 వ వార్డులో పోటీ చేస్తున్నారు. ఇప్పల నర్సింగాపూర్ 8 వ వార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి కోడలు గూడూరి అంజలి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వారసుల గెలుపు కోసం వారి తండ్రులు తెరవెనుక వ్యూహం రచిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో వారసులు దూసుకుపోతూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ 12వ వార్డులో..“వర్ధినేని” జోరు..



**-ఉధృతంగా గులాబీ ప్రచారం**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మునిసిపాలిటీలోని 12వ వార్డులో గులాబీ అభ్యర్థి వర్ధినేని రవీందర్రావు ప్రచారం జోరుగా సాగుతోంది. గురువారం సాయంత్రం ఆయన మహిళలు, కార్యకర్తలు, నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. రవీందర్రావుకు క్రషర్లు నిర్వహించిన అనుభవం ఉంది. ఆయనకు క్రషర్ రవీందర్ రావుగా పేరు ఉంది.ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఆయనకు మంచి పేరు ఉంది.ఎమ్మెల్యే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సూచన మేరకు ఆయన ఇందిరానగర్ బీసీ కాలనీ 12వ వార్డులో పోటీ చేస్తున్నారు.ఆయన సతీమణి కూడా ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. రవీందర్రావు రాకతో..వార్డులో పరిస్థితులు బాగుపడతాయని ఆశా భావం అందరూ వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తుండగా..ఆయనకు స్వాగతం పలుకుతున్నారు.పెద్ద ఎత్తున కార్యకర్తలు వెంట రాగా ప్రచారం రాత్రి వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12వ వార్డు వెనుకబడి ఉందని దీన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తానని ఆయన ఇచ్చారు.ప్రతి గల్లీకి సీసీ రోడ్డు వేయిస్తానని,అలాగే ప్రతి ఇంటికి నల్ల నీళ్లు తెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.12వ వార్డును నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.తనకు ఇదే వార్డులో కార్యాలయం ఉందని ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.తనకు అవకాశం ఇస్తే వార్డు అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు .ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి,ప్రజా ప్రతి నిధుల సహకారంతో నిధుల మంజూరు కు కృషి చేస్తానన్నారు. వార్డులో పారిశు ద్ధ్య పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, ఎవరికి ఏ ఆపద ఉన్నా వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, ఎలబోతారం శ్రీనివాస్,రావుల రాజలింగారెడ్డి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.